డా॥ బి. వి. పట్టాభిరామ్

# ఎదగడానికి 7 మెట్లు

3

ఆత్మవిశ్వాసం

స్వయంకృషి


దేశభక్తి

ఆత్మాభిమానం

మనోబలం

పట్టుదల

క్రమశిక్షణ



398.21
పట్టాభి-యదగ
128607

## మనోబలం

ఎమెస్కో


# మనోబలం

ఆయుధంలేకుండా యుద్ధంలో గెలవటాన్ని మీరు ఊహించగలరా?

మనదేశాన్ని బ్రిటీషువారు పరిపాలించేవారు వారిదగ్గర తుపాకులు, ఫిరంగులులాంటి అనేక ఆయుధాలున్నాయి వేలాదిమంది సైనికులు ఉన్నారు అలాంటి పరిస్థితుల్లో తుపాకి పట్టుకోకుండా కేవలం సత్యము, అహింస అనే రెండు ఆయుధాలతో ఒక వ్యక్తి యుద్ధంచేశాడు ఆ వ్యక్తివెనుక భారతదేశం మొత్తం నిలిచింది

అన్ని ఆయుధాలకన్నా మనోబలమే గొప్ప ఆయుధమని ఆ వ్యక్తి ప్రపంచానికి తెలియచెప్పాడు


ఆ వ్యక్తి ఎవరో మీకు తెలుసా?



దక్షిణాఫ్రికాలో ఒక భారతీయ యువకుడు రైల్లో ప్రధమ శ్రేణిలో కూర్చున్నాడు ఒక తెల్లదొర అది భరించలేక అతని సామాను కిటికినుండి బయటపడేసాడు. దాంతో ఆ యువకుడికి కోపం వచ్చింది


అప్పుడు ఆ యువకుడు "ఈ తెల్లదొర నా సామాను మాత్రమే విసిరేసాడు నేను నా దేశం వెళ్ళి ఈ తెల్ల దొరలనే బయటకు విసిరేస్తాను" అని శపధం చేశాడు చివరకు అది చేయగలిగాడు

ఆ యువకుడు ఎవరనుకున్నారు మనమందరం గాంధీ తాత అని పిలిచే **మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ** - మన జాతిపిత




మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ 1869 అక్టోబరు 2న గుజరాత్‌లోని పోర్‌బందర్‌లో కరంచంద్, పుత్లీబాయిలకు జన్మించాడు బాల్యం నుండి ఎంతో ఉత్సాహంగా, కబుర్లుచెప్తూ ఇంట్లో అందరికీ ఎంతో ఆనందం కలిగించేవాడు.

చిన్నతనంలో పాఠశాలలో చదువుకునేటప్పుడు గాంధీకి కొన్ని చెడు అలవాట్లయ్యాయి చెడ్డవారితో స్నేహం చేయడం వల్ల అలాంటి అలవాట్లు తనకు వచ్చాయని గాంధీ తెలుసుకున్నాడు తరువాత ఆ అలవాట్లను మానుకున్నాడు. గాంధీ ఏదైనా నిర్ణయం తీసుకుంటే ఆ నిర్ణయం చాలా బలంగా ఉండేది



పారశాలలో చదువుతున్న రోజుల్లోనే గాంధీలో నాయకత్వ లక్షణాలు కనపడసాగాయి సాటి విద్యార్ధులకు క్రమశిక్షణ నేర్పటం, వ్యాయామంలో తప్పక పాల్గొనాలని నూరిపోయటం వంటివి చేసాడు  దేశాన్ని కాపాడుకోవాలంటే దేహాన్ని కూడా కాపాడుకోవాలని సాటి విద్యార్ధులకు చెప్పి ఆరోగ్యం, చదువులపై దృష్టి సారించాడు




ఆకాలంలో మనదేశం బ్రిటీషు పాలనలో ఉండేది భారతీయులు భారతదేశంలో రెండవ శ్రేణి పౌరులుగా జీవించటం గాంధీ జీర్ణించుకోలేకపోయాడు ఏ పనిచెయ్యాలన్నా, ఏ ఉద్యోగం చెయ్యాలన్నా దొరల అనుమతి ఉండాలి వారు చెప్పినదే చెయ్యాలి లేదా కొరడా దెబ్బలు, జైలు శిక్షలు

గాంధీ అది భరించలేకపోయాడు దీనికంతటికి కారణం అవిద్య, అజ్ఞానం అని గ్రహించాడు దేశాన్ని బానిసత్వం నుండి రక్షించాలంటే చదువు మాత్రమే సాధనం అని గుర్తించాడు తానొక గొప్ప లాయరు కావాలని ఆ క్షణంలోనే నిర్ణయించుకున్నాడు.

“మనకెందుకులే చదువులు?
మన బంధువులులాగ వ్యాపారం చేసుకో” అని కొందరు సలహా ఇచ్చినా వినలేదు









అదే సంకల్పంతో బాగా చదువుతూ
ఇంగ్లండు దేశం వెళ్ళి బారిస్టరు
చదువు పూర్తి చేసాడు ఇండియా వచ్చి
బొంబాయిలో కొంతకాలం ప్రాక్టీసు
చేశాడు తరువాత దక్షిణ ఆఫ్రికా వెళ్ళాడు
అక్కడ న్యాయవాదిగా మంచిపేరు
తెచ్చుకున్నాడు. వృత్తిలో ఎంతో క్రమశిక్షణ
పాటించేవాడు ముఖ్యంగా పేదవారికి
సహాయం చేసేవాడు.

దక్షిణాఫ్రికాలో ఉద్యోగాలకోసం పొట్ట చేతపట్టుకుని భారతీయులు వెళ్ళేవారు అక్కడ కూడా తెల్లదొరలు హింసించడం గాంధీ భరించలేకపోయాడు వారిని బానిసలుగా మార్చి పశువులకన్నా హీనంగా చూసేవారు. అక్కడి భారతీయులు తెల్లవారు వెళ్ళే హోటళ్ళకు వెళ్ళకూడదు టోపీ పెట్టుకోకూడదు వారు నివసించే ప్రాంతాల్లో నివసించకూడదు అటువంటి సమయంలో గాంధీలో నాయకుడు మేల్కొన్నాడు









గాంధీ దక్షిణాఫ్రికాలోని భారతీయులలో
స్వాతంత్ర్యకాంక్షను పెంపొందించాడు
భారతీయులకు సమాజంలో సముచిత స్థానం
లభించాలని న్యాయపరంగా పోరాడాడు
భారతీయులపై విధించిన అధిక పన్నులపై
పిటీషన్లు పెట్టాడు భారతీయులతో మీరంతా ఏకమై
పోరాడండి పోరాటం అంటే హింస కాదు
శాంతియుతంగా ఎదురు తిరగండి అని
పిలుపునిచ్చాడు భారతీయులంతా క్రమశిక్షణగల
సైనికుల్లా పనిచేయటం ప్రారంభించారు

దక్షిణ ఆఫ్రికాలో ఒకసారి ప్లేగు వ్యాధి ప్రబలింది. దొరలు తగిన జాగ్రత్తలు తీసుకోలేకపోయారు అప్పుడు గాంధీ మిత్రులతో కలిసి, భారతీయులు, అక్కడి పేదలుండే ప్రదేశాలు కడిగి శుభ్రం చేశాడు, బాక్టీరియా అరికట్టే మందులు జల్లి, వేలాదిమంది దానిబారిన పడకుండా కాపాడగలిగారు





ప్లేగు వ్యాధి అంటే ప్రజలు భయపడేవారు. ప్లేగు వ్యాధి వచ్చిన ప్రాంతానికి వెళితే వారికీ ఆ వ్యాధి వస్తుందని ఎవరూ ఆ ప్రాంతాలకే వెళ్లేవారుకాదు. అలాంటి సమయంలో సేవాభావంతో అక్కడ ఉన్నవారందరినీ ఒకటిగా చేశాడు

తెల్లప్రభుత్వం తమని మనుషులుగా చూడటంలేదనే విషయాన్ని వారందరికీ వివరించి చెప్పాడు. తోటివారికి సహాయం చేయడం అంటే భగవంతునికి సేవచేయడమని గాంధీ చెప్పేవాడు. దానితో దక్షిణాఫ్రికాలోని భారతీయులందరికీ గాంధీ తిరుగులేని నాయకుడయ్యాడు

అనంతరం భారతదేశం వచ్చాడు ఇక్కడ లాయరుగా ప్రాక్టీసు చేయటం ప్రారంభించాడు ఇక్కడ పరిస్థితులు కూడా అలాగే ఉండటం గాంధీ భరించలేకపోయాడు తెల్లదొరల జులుం నానాటికీ ఎక్కువై పోయింది ఇక శాశ్వతంగా స్వదేశంలో భారతీయులు బానిసలుగా మిగిలిపోతారనే బాధతో స్వాతంత్ర్య సమరంలో దూకాడు




తుపాకులు, బాంబులు, ఫిరంగులతో పోరాడి శాంతి స్థాపించడం జరగదనే సత్యాన్ని గాంధీ గ్రహించాడు శాంతి కొరకు శాంతియుతంగానే విప్లవం తీసుకురావాలని అనుకున్నాడు. ప్రజలను తన ఉత్తేజకరమైన ప్రసంగాలతో మేల్కొనేలా చేశాడు. మనమంతా ఒక్క త్రాటిపై సాగాలని హిందూ ముస్లిం భాయి భాయి అనే నినాదంతో అందరినీ ఒకటి చేశాడు

దేశంలోని ప్రతి ముఖ్యపట్టణం తిరిగాడు ప్రజల్ని చైతన్యవంతుల్ని చేసాడు విదేశీ వస్త్రాలను వదిలి ఖాదీ ధరించమన్నాడు




రక్తం చిందించకుండా తెల్లదొరలను పంపేవరకు నిద్రపోకూడదని క్విట్ ఇండియా ఉద్యమం ఉధృతం చేశాడు శాంతియుతంగా పాదయాత్రలు సత్యాగ్రహాలు మౌనవ్రతాలు చేసాడు అది చూసి భయపడింది ప్రభుత్వం ఆయన్ని అనేక పర్యాయాలు జైల్లో పెట్టింది అక్కడినుండి కూడా ఉత్తరాలు రాస్తూ, పత్రికలు ప్రచురిస్తూ ప్రజల్లో దేశభక్తి అధికం చేసారు దొరలు భయపడి ఆయన్ని ఇంగ్లండు చర్చలకు పిలిచారు

చర్చలకు ఇంగ్లండు వెళ్ళిన గాంధీని, అతని బట్టలు వాలకం చూసిన ఒక దొర 'ఒంటి మీద పూర్తిగా బట్ట కప్పుకోలేని సామాన్యుడితో చర్చలు జరపాలా? అన్నప్పుడు గాంధీ తడుముకోకుండా, మా బట్టల సొమ్మంతా మీ దగ్గరే వుంది మా బదులు మీరు నలుగురికి సరిపోయే ఖరీదైన వస్త్రాలు కట్టుకున్నారు కదా చాలు" అంటూ ముందుకు సాగాడు.



గాంధీ ధాటికి, నాయకత్వ పటిమకు బ్రిటీషు దొరలు తల ఒగ్గక తప్పలేదు. చివరకు 1947 ఆగష్టు 14 అర్ధరాత్రి తెల్లవారితే 15 అనగా వారి జండా దిగింది మన జండా రెపరెపలాడుతూ ఎగిరింది

ఆయన ఏపదవి కావాలన్నా అడ్డుచెప్పేవారు లేరు. కానీ పదవి ఆశించలేదు ఆయన ఆశయం నెరవేరింది. అదే చాలు అన్నారు. నెహ్రూని ప్రధానమంత్రిని చేసి తాను సబర్మతి ఆశ్రమానికి శిష్యులతో ప్రశాంత జీవనానికై వెళ్ళారు



# ఎదగడానికి ఏడుమెట్లు

ఎంత అందమైన బంగారు నగకైనా తయారీ సమయంలో కొలిమిలో కాలక తప్పదు. ఆపైన సుత్తి దెబ్బలు, సూది పొడుపులు కూడా తప్పవు. అప్పుడే అది అందమైన ఆభరణం అవుతుంది.

అదేవిధంగా బాలబాలికలు విజయం సాధించాలంటే ఏడు లక్షణాలు అలవాటు చేసుకోవాలి.

ఏ వ్యక్తికైనా విజయానికి మొదటి మెట్టు **క్రమశిక్షణ**. క్రమశిక్షణ కలవారు ఏ పనినైనా సాధించగలరు. దానికి తోడు **పట్టుదల** ఉంటే ఇక తిరుగులేదు.

విజయసాధనలో కొన్ని సమస్యలు తప్పవు. అదరక, బెదరక **మనోబలంతో** ముందుకు సాగాలి. కష్టాలు కలిగినప్పుడు ప్రయత్నం విరమించకూడదు. నిరుత్సాహపడకూడదు.

ఎన్ని అవాంతరాలు వచ్చినా **ఆత్మాభిమానం** వదలకూడదు. మన విలువలు కాపాడుకోవాలి.

మనదేశానికి మనమేం చెయ్యగలమో ఆలోచించి **దేశభక్తితో** ముందుకు సాగిపోవాలి.

విజయం అనేది గమ్యంకాదు. అదొక నిరంతర ప్రయాణం.

అందుకే ప్రతిక్షణం **స్వయంకృషితో** ఎవరికివారే ప్రేరణ కలిగించుకుంటూ సాగిపోవాలి.

విజయానికి చివరి మెట్టు అయిన **ఆత్మవిశ్వాసం** మీ వైఖరిగా మారి చివరకు విజయం సాధించగలరు. విజయం మీదే.

ఎప్పుడూ మీతోనే ఉండే మీ



**Edhagadaniki Edu metlu-3**
**MANOBALAM**
by
**Dr. B.V. Pattabhi Ram**

First Published in June, 2005
Artwork by **Srikhar**
Designed by **Purushoth Kumar**
Printed at **Sai Srinivasa Printers**, Hy
Published by **EMESCO BOOK**
Eluru Road, VIJAYAWADA-2
Ph : 0866- 257 7498

Price : Rs.**30/-**

398.21